# AIIMS Bibinagar, starts community posting for second year MBBS students.

AIIMS Bibinagar Hyderabad

Community based teaching is essential for MBBS students to understand Rural health to serve better. CFM dept has commenced numerous initiatives.. postings at Rural Health Centre, District Hospital, Sub centre, PHC, Clinico-social case discussion in community setting, meeting Grassroot Health staff and so on.  Facilities have been strengthened for good health care & training. Good work done by CFM dept.... Congrats and good wishes...




GOD GIFT
VISIT BY MBBS-201
FAMILY







# ఎయిమ్స్ విద్యార్థులకు క్లినికల్ పోస్టింగ్ ప్రారంభం



క్లినికల్ పోస్టింగ్‌కు వెళ్తున్న మొదటి బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థులతో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, జూలై 16 : ఎయిమ్స్‌లో క్లినికల్ పోస్టింగ్‌కు వెళ్తున్న 2019 మొదటి బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థుల బస్సును ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ ఎయిమ్స్ 2019 మొదటి బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి వివిధ ప్రజారోగ్య కార్యక్రమాలను తెలుసుకోవడానికి సబ్ సెంటర్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, అంగన్‌వాడీ, జిల్లా దవాఖాన, ఐసీటీసీ కేంద్రాలను సందర్శించి ఈ కేంద్రాల్లో జరిగే కార్యకలాపాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకుంటారని అన్నారు. సమాజంలోని ప్రజారోగ్య సమస్యలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు ఈ సందర్శన సహాయపడుతుందన్నారు. విద్యార్థులు మొదటి సందర్శనలో భాగంగా బొమ్మలరామారంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు నీరజ్ అగర్వాల్, రష్మి, అభిషేక్ అరోరా, ప్రగ్నేశ్ పర్మార్, శ్యామల, సిద్దార్థ్, యుదుకుల్, అధ్యాపకులు, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అవగాహన పెంపొందించుకోవాలి: డాక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థులు ప్రతి అంశంపై అవగాహన పెంపొందించుకోవాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ విద్యార్థుల కమ్యూనిటీ విజిట్ (సంఘం సందర్శన) యాత్రను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు.. వైద్య విద్యార్థులకు చదువుతో పాటూ సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం, వృత్తిపై పూర్తి అవగాహన కల్పించేందుకు కమ్యూనిటీ మెడిసిన్ అండ్ ఫ్యామిలీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో క్లినికల్ పోస్టింగ్ ఇస్తున్నారని తెలిపారు. దాంట్లో భాగంగా



యాత్రను ప్రారంభిస్తున్న డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, తదితరులు

విద్యార్థులు బొమ్మలరామారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రి, డీవోటీఎస్ కేంద్రం, ఐసీటీసీ, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించనున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత రోగుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుంటారని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డాక్టర్లు రష్మీ, అభిషేక్ అరోరా, ప్రగ్నేష్ పర్మార్, గోవింద్, శ్యామల, అన్నపూర్ణ, సిద్దార్థరావు, యదుకల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**బీబీనగర్ :** ఎయిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు శుక్రవారం క్షేత్ర పర్యటనకు బయలుదేరారు. విద్యార్థుల క్షేత్ర పర్యటనను ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా జెండా ఊపి ప్రారంభించారు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు క్లినికల్ పోస్టింగ్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యం, సమస్యలు, సంరక్షణపై అవగాహన పెంచుకోవడానికి గ్రామాల్లో పర్యటించడంతో పాటు పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శిస్తారని వికాస్ భాటియా తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నీరజ్‌అగర్వాల్, రష్మికుందాపూర్, ప్రజ్ఞేష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల క్షేత్ర పర్యటనను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

సాక్షి SAKSHI TELUGU DAILY
Sat, 17 July 2021
https://epaper.sakshi.com/c/61860390